# భూపతిరాజా జిందాబాద్!

• రచన: శ్రీ సానుబాల రాజగోపాల్, బి.కాం. •



(రచయిత)

ఆ దేశం ప్రజల దేశం. ఆ దేశపు రాజు ప్రజలచే ఎన్నుకోన బడిన ప్రజాప్రతినిధి. ఇంకా విడమర్చి చెప్పాలంటే ప్రజాసేవకుడనాలి. "రాజే ప్రజ-ప్రజే రాజు" అది సారాంశం.

అది ఒక అమాయకుల దేశం. భూపతిగారు ఆ రాజ్యానికి రాజుగా ఎన్నుకోబడ్డారు. ఆయనని భూపతిరాజా అని పిలుస్తుంటారు. ప్రజల దృష్టిలో ఆయనే భగవంతుడు. ఆయన దృష్టిలో ప్రజలే ఆయన భక్తులు, నిత్యపాదసేవా పరాయణులు. పాప పరిహార్ధం ప్రజలకి ఆయన దర్శనం చాలు. ఆయన కన్నీరు కారిస్తే చాలు, ప్రజల కష్టాలు తొలగిపోతాయి. ఆయన దీవెనలు చల్లని చూపులే ప్రజలకి అంతపంటలు. అలా సాగిపోతోంది రామరాజ్యం.

అంతలో పక్కని రాజ్యంలో కూడా కిట్టనివారివల్ల ఏవో కలతలు. విమర్శలు, కుతంత్రాలు, కక్షలు చోటుచేసుకొన్నాయి. రాజుగార మనస్సు అశాంతితో నిండిపోయింది.

కులమత భేదాలతో ప్రజలు ఉడికిపోతున్నారు. అన్ని కులాలవారిని అన్ని మతాలవారిని సంతృప్తిపరచాలి ఎలా? రాజావారు ఆలోచనలో పడిపోయారు. గత చరిత్రలో గత రాజులు ప్రజలకోసం ఏంచేశారో ఒక్కసారి చరిత్ర పుటలు తిరగవేశారు. ప్రజలకోసం ఆనాటి రాజులు చెరువులు త్రవ్వించారు. నూతులు త్రవ్వించారు. రోడ్లు వేయించారు. చెట్లు నాటించారు. సత్రములు కట్టించారు. దొడ్లు కట్టించారు. కొద్దికొద్దిగా పాఠశాలలు నిర్మించారు. గుళ్ళు కట్టించారు. గోపురాలు కట్టించారు. మసీదులు కట్టించారు చర్చిలు కట్టించారు. ఇలా ఎన్నెన్నో. వాటికోసం పన్నుల రూపంలో డబ్బు రాబట్టడం...ఓస్! ఇంతేనా పరిపాలన అంటే! అనిపించింది రాజావారికి. వెంటనే మంత్రిగారిని పిలిచి అడిగారు ఏం చేద్దామా అని. మంత్రులు, ఉప మంత్రులు, కార్యదర్శకులు సమావేశమయి సలహాలు యిచ్చారు.

ఎంతటి ప్రజా సేవలోనైనా, భూపతి రాజుగారు చేసే ప్రతిపనిలోనూ స్వార్ధం, తీర్ధం రెండూ వుంటాయి. ఆ తారకమంత్రాన్ని రాజావారు మంత్రిగారి చెవిలో ఊదారు.

మంత్రిగారు చిన్నగా నవ్వి, ఎంతమాట! మీది ఫిఫ్టీ ఎబవ్! మిగిలినది మాది, మా దిగువ వర్గానిది, చిల్లర వాళ్ళది. అంతేగా!

ఆ మొత్తం అహ...అహ...అని నవ్వి...రాజావారు కూడా నవ్వుతో ప్రతిపలికారు.

ప్రజలకి గుడి కట్టించుదాం అన్నారు మంత్రిగారు.

రాజావారు సందేహిస్తున్నట్లు కనిపించారు.

వెంటనే మంత్రిగారు యిలా అన్నారు. 'కట్టడాలలోనే వుంటుందండి కాస్తా కూస్తా! కనబడనిది, పట్టుబడనిది, అంతుచిక్కనిది.

వాళ్ళ ఆలోచనలకి వాళ్ళే మురిసిపోయి నవ్వుకొన్నారు.

ఇంజనీర్లని పిలిపించి గుడికి ప్లాను సిద్ధం చేయ మన్నారు.

రెండు రోజులలో ప్లాను సిద్ధమయింది. ఎస్టిమేషన్

మీ కొరకు....

మేము

తయారిస్తున్న

SNH

శ్రీ నిత్యా బనియన్లు

* బనియన్లు

* జెట్టీలు

* ఫేన్సీ కలర్ రకాలు

: తయారించువారు :

**SRI NITHYA HOSIERIES**

11-C, Ramaiah Colony

TIRUPUR-638 602.

Stockists :

**G. K. Banians**

Vastralatha, Vijayawada-520 001.

తయారయింది. ఆ మొత్తానికి వాటాలు, కోటాలు, సర్వీసింగ్ చార్జీలు, ఇంకా చిల్లరమల్లర వగైరాలు అన్నీ కలిపి టెండర్లు, కంట్రాక్టర్లు వచ్చారు. సంప్రదింపులు, లావాదేవీలు అన్నీ జరిగిపోయాయి. మూడు నెలల్లో గుడి తయారయింది.

గుడికి తండోపతండాలుగా వస్తున్నారు జనం. వచ్చిన వారందరు హిందువులే. మహమ్మదీయులలో అసంతృప్తి చెలరేగింది. వచ్చే ఎన్నికలలో సాయిబు లందరూ మనకి దెబ్బతీసేటట్లున్నారు అన్నారు మంత్రిగారు రాజావారితో.

రాజావారికి చెమటలు పట్టేశాయి. ఆలోచనలో పడిపోయారు. మంత్రిగారికి మాత్రం ఆలోచన తట్టింది. ఇలా అన్నారు.

మహారాజా ఇప్పుడు సాయిబులకు మసీదు కట్టిస్తే!

అదెలా? మళ్ళీ ఖర్చా! ప్రజలు చెడ్డగా తలుస్తారు.

ఆ భయమేమీలేదు. ఆలోచన నేను చెప్తానుగా!

ఏమిటి?

గుడి స్థానంలోనే మసీదు.

అదెట్లా?

చిన్న మార్పులతో, చేర్పులతో మసీదయిపోతుంది! గుడిగోపురాలు, ప్రాకారాలు, ధ్వజస్తంభం, విగ్రహాలు, ఇంకా చిన్న విగ్రహాలు అవన్నీ కట్టేసి మసీదుగా మార్చేద్దాం. కొంచెం కర్చులు తేలుపోతుంది, ఎలాగూ మనది మనకి పనిలోపని వచ్చేస్తుంది.

రాజాగారు ఆర్డరు వేశారు. 'ప్రజలనిధి' నుంచి కర్చులకి గ్రాంటు యిచ్చారు. మరొక నెలలో అందంగా మసీదు తయారయింది.

మళ్ళీ ఇక్కడ చిక్కువచ్చి పడింది. సాయిబులు తప్ప మరెవ్వరూ కనబడటంలేదు. ఈసారి హెచ్చు అసంతృప్తి క్రైస్తవులలో ప్రభలింది. రాజావారు హిందువులకు, మహమ్మదీయులకే అన్ని సదుపాయాలు చేస్తున్నారు మాకు చేయడంలేదని, ఈసారి ఎన్నికలలో బుద్ధిచెప్పాలి. అని క్రైస్తవులందరూ తీర్మానించుకొన్నారు.

ఆ సంగతి రాజావారి చెవిలో పడింది. మళ్ళీ ఆందోళన! మంత్రిగారితో సలహా.

ఏముంది. చాలా సింపుల్ అన్నారు మంత్రిగారు.

ఎలా? రాజాగారడిగారు.

మసీదుని చర్చిగా మార్చేద్దాం.

మళ్ళీ ఖర్చా!

ఏమంత పెద్ద ఖర్చవుతుంది. ప్రజలకోసం మనం ఇటువంటి పనులు చేస్తేనే కదండి మనకి 'పుడ్!' ప్రజాసేవ మనది. ధనం ప్రజలది.

పదిహేను రోజులలో చర్చి తయారయింది. ప్రార్థనలు మొదలయ్యాయి. ప్రతి ఆదివారం రెండుమైళ్లు దాటి చర్చికి వెళ్ళనవసరం లేకుండా ఆ ఊర్లోనే చర్చి!

ఈసారి మహమ్మదీయులకి, హిందువులకి కోపం వచ్చేసింది. చర్చి పడగొట్టేయాలని ఆందోళన చేసారు. రాజుగారికి బుర్ర వేడెక్కిపోయింది. సరిగా నిద్ర పట్టడంలేదు. వచ్చే ఎన్నికలలో వస్తానో రానో అనే భయం.

ఈసారి రాజావారు మంత్రిగారితోగాని, కార్యకర్తలతోగాని సలహా చేయలేదు. ఆయనే స్వతహాగా ఆలోచించటం మొదలుపెట్టారు. ఎన్నికలకి ఓటర్ల తాలూకా అభిమానం సంపాదించాలి. ఎట్లా? మెరుపులాంటి ఆలోచన తట్టింది. అదే "స్త్రీ శక్తి" గుమ్మడికాయ ఎంత పెద్దదయినా కత్తిపీటకి లోకువ అన్నట్లు ఎంతటి మేధావి, రాక్షసులు, గడుసువాడయినా ఆ భర్త-భార్య చేతిలో కీలుబొమ్మే కదా! ఆ పరమ సత్యాన్ని గ్రహించిన ఆయన దృష్టి ఆడపడచులపై పడింది. ఇక మొదలుపెట్టారు ఆయన ఉపన్యాసాల ప్రచారం.

నా ఆడపడచుల శ్రేయస్సు కొరకు నేనేమైనా చేస్తాను. నా ప్రాణాలనైనా త్యాగం చేస్తాను. నా రాజ్యంలో ప్రతి ఆడపడుచు సుఖంగా జీవించాలి. అదే నా ఆశయం. ఆ తీయని పలుకులు, ఆ చల్లని ప్రసంగాలు ఆడపడుచుల చెవులలో మారాయి. ఉబ్బితబ్బిబ్బయ్యారు.


రాజావారు మంత్రులను, కార్యకర్తలను, సహచరులను, అనుచరులను సమావేశపరచి వారితో ఇలా అన్నారు.

మసీదుని పడగొట్టేయండి.

రాజావారి ఆజ్ఞని వినగానే అందరూ ఆశ్చర్యపోయారు.

వారి ముఖ కవళికలను గుర్తించిన రాజావారు చిన్నగా నవ్వి, గాబరాపడకండి! బాగా ఆలోచించే ఈ నిర్ణయానికి వచ్చాను.


## 'ఎస్' బీడీల ఎగుమతి




కెనడా, స్విడ్జర్‌లాండ్, ఆస్ట్రేలియా, అమెరికా మున్నగు అనేక దేశాలకు మెస్సర్స్ ఎ హబీబీర్ రహమాన్ అండ్ సన్సు, గుడియాత్తంవారు ఉత్పత్తి చేయు "ఎస్" బీడీలు ఎగుమతి అవుతున్నాయి. అంతేకాదు. అనేక ఇంటర్నేషనల్ ఫైర్సులో వీటిని ప్రదర్శనశాలలకు పెట్టారు. జర్మనీ (లిప్‌జిగ్ ఫైర్) స్వీడన్. బెల్జియం, సింగపూర్ మున్నగు దేశాలలోనే కాక, అనేక ఆఫ్రికన్ దేశాలలోని ప్రదర్శనాలలో కూడా వీటిని ప్రవేశపెట్టారు. "ఎస్" బీడీలకు వారు తయారుచేసిన 20 శాల్తీలు గల సిగరెట్ పెట్టె వంటి పాకెట్లో కొత్త రూపు, అందచందాలు కూడా ఏర్పడ్డాయి.

ఆద్యంతన భవిష్యత్తులో అమెరికా, యూరోపు ఖండాలలో నాగరిక ప్రజలలో సైతం అభిమానులను పెంచుకొని "ఎస్" బీడీ సుస్థిరమైన స్థానం ఆక్రమించగలదన్న నమ్మిక ఏర్పడ్డది. ప్రాచ్య పాశ్చాత్య దేశాలలో లభించిన విశేష ప్రోత్సాహం దానిని దృఢపరుస్తున్నది.

నా ఆడపడచులకు 'బహిర్భూములు' కట్టించాలని.

రాజావారి నిర్ణయానికి అందరూ ఆశ్చర్యపోయారు.

రాజావారు చిన్నగా ఆయనలో ఆయనే నవ్వుకొన్నారు. రాజావారి నిర్ణయంలోని గొప్పతనాన్ని వారికి విశదపరచారు.


బహిర్భూములకు వెళ్ళడానికి ఏ మతం, కులం అడ్డురాదు. అది అందరికి కావలసినది. నా ఆడపడచులు అందరిలో ఐక్యత ఏర్పడుతుంది అన్నారు.

పదిహేను రోజుల్లో బహిర్భూములు వెలసాయి. 'సమైఖ్యమహిళా బహిర్భూములు' అని ముచ్చటగా నామకరణం చేసారు. స్వహస్తాలతో ప్రారంభోత్సవం చేసారు. జ్ఞాపకార్థం బంగారు కత్తెరని స్వీకరించారు.

ఈ ఒక్క మహిళా బహిర్భూములతోనే సంతృప్తిచెందలేదు రాజావారు. ఇంకా ఎన్నో మహాత్కార్యాలని చేపట్టాలనిపించింది. నిద్ర లేచిన దగ్గరనుండి నిద్ర పోయేవరకు ఆయన కళ్ళముందు బడుగు వర్గాలవారు పేదప్రజలే మెదలుతున్నారు. మళ్ళీ హటాత్తుగా ఆయనకి ఒక రోజున ఒక ఆలోచన తట్టింది. మరునాడే అత్యవసర సమావేశం జరిపారు.

యధాప్రకారంగా సభ్యులు, కార్యకర్తలు, అనుచరులు హాజరయ్యారు. ఆయనది ఏకపక్ష నిర్ణయం. ఏ విషయాన్నయినా నిద్రపోయేముందు ఆలోచిస్తారు. ఆయనలో ఆయనే చర్చించుకొంటారు. లాభనష్టాలు లెక్కలు వేసుకొంటారు. తుది నిర్ణయాని కొచ్చేస్తారు. మరునాడు ఉదయం ఆ నివేదికను సభలో సమర్పిస్తారు. అంతే! అది అమలులోకి రావలసినదే! శాసనమయి కూర్చుంటుంది.

రాజావారు ఉపన్యాసం ప్రారంభించారు. సోదరసోదరీమణులారా! జన్మలన్నిటిలోను మానవజన్మ ఎంతోగొప్పది. జననమరణాలు ప్రతి మానవునికి తప్పనిసరి. పుట్టినవాడు గిట్టక తప్పదు అనేది సూక్తి. జీవితం క్షణబంగురం. అశాశ్వతం. ఎప్పుడో ఒకప్పుడు అందరూ చనిపోవలసిందే! కాని చనిపోయిన తరువాత మనం మానవుడికి ఏంచేస్తు

LAKSHMI
WET GRINDERS
No. 1 for the past 23 years


MANUFACTURED BY
SRI LAKSHMI INDUSTRIES
56 DEVANGA HIGH SCHOOL ROAD
COIMBATORE - 641 002 PHONE : 31689

శ్రీ లక్ష్మీ వారి
వెట్ గ్రైండర్స్
★
గత
25 సంవత్సరాలనుంచీ
ప్రసిద్ధి చెందినది.

న్నాం? అదే నాకు ఇప్పుడు వచ్చిన సమస్య!

అలా రాజావారు ఉపన్యసిస్తుంటే సభ్యులంతా ఆశ్చర్య పోయారు. ఏమిటి రాజావారు ఇలా అంటున్నారు. చచ్చి పోయిన తర్వాత కూడా మనిషిని గురించి ఆలోచిస్తున్నా రేంటి?...అసలు బ్రతికున్న మనుష్యుల సమస్యల్ని పరి ష్కారం చేయలేక సతమతమవుతున్న ఈ రోజుల్లో చని పోయిన శవాల్ని గురించి ఆలోచిస్తున్న ఈ రాజావారి సహృదయాన్ని ఏమనాలి? ఏమిటీ ఆలోచన...లేకపోతే రాజావారికి మతిభ్రమణగాని కలిగిందా! బయటికి అనలేక పోయిన సభ్యులందరూ వారిలో వారే చర్చించుకొన్నారు.


మళ్ళీ రాజావారు ఉపన్యాసాన్ని మొదలుపెట్టారు. మనిషి పుట్టినా, చచ్చినా కర్చే! అనేసి అందరి మొఖాల్లోకి ఒక్కసారి చూసారు. వాళ్ళ ముఖాల్లో ఆశ్చర్యం ద్యోతిత మవుతుంది. మనిషి పుట్టుకగాని, మరణంగాని గొప్పవారికి సమస్యకాదు. ఎటొచ్చీ పేదవారికే! ఇచ్చట మరొక విషయం గమనించాలి అన్నారు రాజావారు.

అదేమిటి ప్రభూ!

పేదవారికి పుట్టుక అంత సమస్యకాదు. ఎందుచేతనంటే వాళ్ళకి మనం కట్టించిన ఉచిత హాస్పిటల్‌ని, హాస్టల్‌ని, చదువుకోవడానికి పాటశాలలు, ధర్మశాలలు ఎన్నో వున్నాయి.

మరో విషయం. పేదవాడు తను బ్రతికినంతకాలం సర యిన తిండిలేక, బట్టలేక, ఉండడానికి వసతిలేక ఎన్ని బాధలు పడుతున్నాడు. మనిషి ప్రాణంతో వుంటాడుకాబట్టి స్పర్శజ్ఞానం, లోకజ్ఞానం, పనిచేసే శక్తి వుంటుంది కాబట్టి ఏదో ఒక విధంగా బ్రతకగలుగుతున్నాడు. కాని చచ్చిపో యిన తరువాత? అదే ప్రశ్న నాలో మిగిలిపోయింది.

ఒక రోజున నేను రోడ్డుమీద నడిచిపోతున్నాను. ఒక ముష్టివాడు చనిపోయాడు. దహన సంస్కారాలకి డబ్బు లేదు కాబోలు! చుట్టుప్రక్కల కుర్రవాళ్ళంతా పోగయి ఒక పళ్ళెం పట్టుకొని రోడ్డుమీద పోయేవారి దగ్గరినుండి డబ్బులు వసూలు చేస్తున్నారు. ఆ శవానికి దహనసంస్కా రానికి డబ్బులు అలాగున ఆ కుర్రవాళ్ళే గాని ఆ కార్యా నికి పూనుకోకపోతే ఆ శవానికి దహన సంస్కారాలు ఎవరు చేస్తారు? ఆ పేదవాని ఆత్మ ఎంతగా క్షోభిస్తుందో!




కాబట్టి నేనొక నిర్ణయానికొచ్చాను.

ఏమిటి ప్రభూ!

'ఉచిత శ్మసాన నిర్మాణ పథకం!'

ఉచిత గృహనిర్మాణ పథకంలా ఇదొక పథకం కాబోలు అనుకొన్నారు సభ్యులంతా.

వాటి అంశాలు, నిబంధనలు చెప్తాను.

మన రాజ్యంలో ప్రతిపేదవానికి చనిపోయిన తరువాత అతడి అంత్యక్రియలకయే ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుంది. అంటే కట్టెల ఖర్చు, కిరసనాయిలు, నీటిఖర్చులు, తదితర ఖర్చులు వగైరా. ఆ రోజు ఆ కుటుంబానికి భోజనం ఖర్చు పేదవాడి స్మశాన సుంఖం రద్దు. దహనకాండ ప్రభుత్వ స్మశానాలలోనే జరగాలి. ఎక్కడ శవం కనిపించినా ప్రభుత్వ వాహనాలలో ప్రభుత్వ సిబ్బంది ఆ శవాన్ని స్మశా నానికి చేర్చాలి.

వెంటనే సభ్యుడు సందేహాలరావుగారు లేచి అడిగారు. ప్రభూ! ఇలా దిక్కులేని శవాలన్నింటిని స్మశానాలకి తీసు కొనివచ్చి దహన సంస్కారాలు జరిపిస్తుంటే మన ప్రభుత్వ ఖజానా కాళీ అయిపోదా?

ఫ్రండ్స్! దానికి కూడా చిన్న అమండ్‌మంటు చేసాను.

ఏమిటి సార్?

గొప్పవారి శవాలకి డెత్‌టాక్స్ కట్టాలి.

అంటే 'చావు పన్నా?'

అవును.

అదెలా స్వామీ?

చనిపోయినవాని ఆస్తిపాస్తులబట్టి.

ప్రభూ! నాదొక సందేహం. బ్రతికి వున్నపుడే పన్ను

కట్టకుండా ఎగవేస్తున్నారే! కోర్టులు తీర్పు చెప్పినా లెక్క-చేయడంలేదే! అటువంటప్పుడు చచ్చిన తర్వాత ఎలాగున కడతారు స్వామీ!

వాళ్ళు కట్టనవసరంలేదు.

మరెవరు కడతారు ప్రభూ?

శవం తాలూకా వారసులు.

అదెట్లా?

ఆస్తి కావలసిన వారసులు వస్తారు. డెత్ టాక్స్ కడితేనే వాళ్ళకి ఆ ఆస్తి సంక్రమిస్తుంది. లేకపోతే ప్రభుత్వ పరమయిపోతుంది. అంతేకాదు, ఆ చనిపోయిన వ్యక్తి బ్రతికియున్నప్పుడు ఆదాయపు పన్నుగాని, వృత్తి పన్నుగాని, ఎస్టేట్ టాక్స్‌గాని, వాణిజ్య పన్నుగాని, చెట్టుపన్నుగాని, వ్యవసాయ పన్నుగాని ఇంకా ఏవైనా పన్నులు బకాయి వుంటే 'డెత్ టాక్స్'తో పాటు చెల్లించి ఆ ఆస్తిని వశం చేసుకోవాలి.

చాలా బాగుంది ప్రభూ! అన్నారు సభ్యులంతా!

సందేహాల్రావుగారు లేచారు, నాదొక చిన్న మనవి.

చనిపోయిన వ్యక్తి గొప్పవాడో, పేదవాడో ఎలాగున గుర్తిస్తాం.

ప్రతి పేదవాని ఇంటికీ 'జ్యోతి' గుర్తుగల ఆకుపచ్చ కార్డు యిస్తాం.

ప్రభూ! జ్యోతి గుర్తుకి అర్థం.

జ్యోతి అంటే పేదవాని ఆత్మ! పేదవాడు బ్రతికినంత కాలం ఎన్నో కష్టాలు అనుభవించి వుంటాడు. ఎంతో అనారోగ్యంతో బాధపడి వుంటాడు. కనీసం చనిపోయిన తరువాతయిన వల్లకాడుకి ఏ చీకూచింతా లేకుండా చేరుకోగలననే ధైర్యం అతడికి కలగాలి కదా!

మహాప్రభూ! ఇటువంటి సంక్షేమ పథకాల్ని చేపట్టడంలోగాని, రకరకాలయినటువంటి పన్నులు విధించడంలోగాని మీకు మీరే సాటి! మీకు మా జోహార్లు! మీరు వెయ్యి సంవత్సరాలు వర్ధిల్లాలి!

సందేహాల్రావుగారు మళ్ళీ అడిగారు. స్వామీ! ఈ 'స్మశాన శాఖని' సంక్షేమశాఖ మంత్రిగారికి అప్పగిస్తారా?

లేదు. మనం ప్రస్తుతం చేస్తున్నవన్నీ సంక్షేమ కార్యక్రమాలే కదా! ఈ శాఖను కూడా వాళ్ళకి అప్పగిస్తే పని ఒత్తిడి హెచ్చవుతుంది. అందుచేత ఈ శాఖని జనసమరణాల మంత్రిగారికి అప్పగిస్తున్నాం.

మహాప్రభూ! తరతరాలు మీలాంటి రాజులే ఈ రాజ్యానికి కావాలి! బూపతిరాజా జిందాబాద్! బూపతిరాజా జిందాబాద్! అనే హర్షధ్వానాలతో సభంతా మార్మ్రోగింది.



R.K.S. KNITTINGS TIRUPUR
Trade Mark
Regd. No. 342215

మా ప్రత్యేక తయారింపులు :—
- 100% ఫైన్
- పాయల్ ఫైన్
- జిప్పీ ఫైన్
- మైసన్ ఫైన్
- రాకెట్ ఇంటర్‌లాక్
- 100% పాయకలర్ వెస్ట్స్
- 100% రిబ్ బ్రీఫ్స్
- ట్రంక్స్
- మమతా ఫైన్

Phone : 22016

R. K. S. Knittings
43, Cauvery St, Odakkadu TIRUPUR-638602.